PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవనప్రభాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి : 76 సంచిక :49 9.12.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి: రూ.3.00

**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజిమెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ.160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ☆☆☆ హోటల్

D.R. UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

# కళంకిత మంత్రులకు ఉద్వాసన?

మంత్రివర్గ విస్తరణ ఎప్పుడు జరుగుతుంది, అసలు జరుగుతుందా లేదా, ఎఐసిసి ప్లీనరీ తర్వాత ఏదైనా అవకాశం వుందా లేక మండలాలు, జిప ఎన్నికల వరకు ఇట్లనే నెట్టుకుంటూ వస్తారా అన్న ప్రశ్నలు ఒక ప్రక్క ఎమ్మెల్యేలను వేధిస్తున్నప్పటికీ; మరొక ప్రక్క వున్న మంత్రులలో కొందరిని తొలగించ బోతున్నారన్న వార్తలు రాజకీయ వర్గాలలో కలవరం సృష్టిస్తున్నాయి. ముఖ్యమంత్రి తన మంత్రివర్గ సభ్యుల పనితీరు, ప్రవర్తనలపై ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా నివేదికలు తెప్పించుకున్నాడని; కనీసం అరడజను మంది మంత్రులను తొలగించాలన్న నిర్ణయానికి వచ్చాడని ప్రచారం జరుగుతున్నది. అవినీతి విషయంలో ముఖ్యమంత్రి నిర్వహించిన అధ్యయనంలో మునిసిపల్ మంత్రి కోనేరు రంగారావు, రోడ్ల మంత్రి జక్కంపూడి రామమోహనరావు, పశువుల మంత్రి గొల్లపల్లి సూర్యారావు, వక్ఫ్ మంత్రి ఫరీదుద్దీన్ వున్నారని ఒక వార్త. కోనేరు రంగారావు చాలా సీనియర్ రాజకీయ వాది. ఉప ముఖ్యమంత్రిగా కూడా పని చేసిన వాడు. అయితే మంత్రిగా ఆయన ప్రవర్తన పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మునిసిపల్ శాఖలో ఏ కాగితం కదలాలన్నా మంత్రికి ముడుపు సమర్పించుకోక తప్పదన్న నిజం అందరికీ తెలుసు. అవినీతి విషయంలో ఒక కొత్త పోకడ మొదలు పెట్టారాయన. తన దగ్గర పనులు కావలసిన వారు సెక్రటరియేట్‌కు రావలసిన అవసరం లేకుండా, బంజారా హిల్స్ 12 నంబరు రోడ్లో ఒక ప్రత్యేక కార్యాలయం తెరిచారు. మంత్రికి సన్నిహిత బంధువులు అక్కడ కూర్చొని వుంటారు. పనులున్న వారు నేరుగా ఆ ఆఫీసుకు వెళ్ళి, విషయం చెప్పి, రేటు మాట్లాడుకుని, కోర్టులో చలానా కట్టినట్లుగా లంచం ముట్టచెప్పి, సెక్రటరియేట్‌లో కాగితాలు వాటంతట అవి కదులుతున్నాయి. బదలీలు, శాఖాపరమైన విచారణలు, పన్నెన్షన్‌లు, అపార్ట్‌మెంట్లకు అనుమతులు వంటి పనులన్నిటికీ ఇక్కడ కప్పం కడితే చాలు. కోనేరు రంగారావు అవినీతి వ్యవహారాలు ఎన్ని వెలుగులోకి వచ్చినా ఆయన మంత్రిత్వం జోలికి వెళ్లే సాహసం మాత్రం ముఖ్యమంత్రికి లేక పోవచ్చు నన్నది పరిశీలకుల అంచనా. రాష్ట్రంలో అత్యంత సీనియర్ దళిత నేతలలో ఆయనా ఒకరు కావడం అందుకు కారణం. శాఖ మార్చి కొంత నియంత్రణకు ప్రయత్నం చేయడం తప్ప, మంత్రిత్వ వుద్వాసన అసాధ్యం, కోనేరు విషయంలో.

జక్కంపూడి రామమోహనరావు

తరువ 7వ పేజీలో

## మంత్రి పదవి ఇచ్చినా నాకొద్దు!

ముఖ్యమంత్రి మీద అసమ్మతి ధ్వజం ఎత్తిన మాజీ సిఎల్పీ నాయకుడు పి.జనార్దనరెడ్డి తన ధోరణి మార్చుకోవడానికి సుతరామూ ఇష్టపడడం లేదు. ముఖ్యమంత్రుల మీద అసమ్మతి వుద్యమం నడపడం కాంగ్రెస్ సంస్కృతిలో ఒక భాగం. అయితే వైఎస్ రాజశేఖరరెడ్డి గారికి ఇంత కాలం దీనికి మినహాయింపు లభించింది. సోనియాగాంధీతో సహా ఢిల్లీ పెద్దలందరూ ముఖ్యమంత్రుల మీద చాడీలు వినడానికి సిద్ధంగా లేకపోవడం అందుకు ప్రధాన కారణం. సాధారణంగా అసమ్మతి కలకలం రేగాలంటే ఢిల్లీ నుంచి ఏదో ఒక సంకేతం అందాలి. మరొక ప్రక్క మంత్రివర్గ విస్తరణ నిరవధికంగా వాయిదా వేయడం ద్వారా రాజశేఖరరెడ్డి గారు ఎమ్మెల్యేలను తన గుప్పెట్లో పట్టి

తరువ 11వ పేజీలో

శుభప్రారంభం



గోల్డ్ ప్యూర్ టచ్ మిషన్ ప్రారంభకులు
సినీ తారలు సంగీత, నిఖిత



## నెల్లూరు నగరం

ఇక మేలైన, మన్నికైన స్వర్ణాభరణాల నిలయం
అత్యాధునిక రకాల పట్టు చీరలు, ఫ్యాన్సీ డ్రస్‌ల ఆలయం

మహానగరాలను తలదన్నేవిధంగా మీ ఆశలు,
అభిరుచులన్నీ ఒకే చోట రాశులుగా పోశాం.
మా సేవకు మీ ఆశీర్వాదమే సమాధానం.



ఈ నెల 9వ తేది శుక్రవారం ఉదయం 10.00 గం॥లకు
ప్రారంభం కానున్న మెగా
CMR ఎక్స్‌క్లూజివ్ శిల్క్ & శారీస్ షోరూంకు ఇదే...

CHANDANA BROS
CMR
EXCLUSIVE
Silks & Jewels
చందన బ్రదర్స్ ప్రక్కన
జి.టి.రోడ్డు, నెల్లూరు



**చందన కుటుంబం హార్దిక ఆహ్వానం**



| | |
|---|---|
| CMR Exclusive ప్రారంభకులు | శ్రీ చందన మోహన్‌రావు గారు<br>చందనబ్రదర్స్ వ్యవస్థాపక అధినేత |
| జ్యూయలరీ విభాగం(ఫస్ట్‌ఫ్లోర్) ప్రారంభకులు | శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు<br>ఎమ్మెల్యే, నెల్లూరు |
| జ్యోతి ప్రజ్వలన | శ్రీమతి పులిమి శైలజ గారు<br>నెల్లూరు నగర మేయరు |
| పట్టుచీరల విభాగం(సెకండ్‌ఫ్లోర్) ప్రారంభకులు | శ్రీమతి & శ్రీ యం.రవిచంద్ర గారు I.A.S<br>జిల్లా కలెక్టరు, నెల్లూరు |
| జ్యోతి ప్రజ్వలన | శ్రీమతి యన్.భానుశ్రీ గారు<br>రీజనల్ ఆర్గనైజర్, స్త్రీ శిశు సంక్షేమశాఖ |
| రెడీమేడ్ విభాగం(థర్డ్ ఫ్లోర్) ప్రారంభకులు | శ్రీమతి & శ్రీ బి.శివధర్‌రెడ్డి గారు<br>జిల్లా పోలీసు సూపరింటెండెంటు, నెల్లూరు<br>శ్రీ డి.వి.ఎస్.ఎస్.మూర్తి గారు<br>అడిషనల్ పోలీసు సూపరింటెండెంటు, నెల్లూరు |
| జ్యోతి ప్రజ్వలన | శ్రీమతి చందన సుబ్బలక్ష్మి గారు |
| ప్రథమ కొనుగోలుదారు | శ్రీ పత్తి రవీంద్రబాబు గారు<br>పోర్టు ట్రస్టు మాజీ సభ్యులు |





# నెల్లూరు ముచ్చట్లు

## వాయుగుండంతో భయం... భయం

బంగాళాఖాతంలో మళ్లీ వాయుగుండం పుట్టడంతో జిల్లా ప్రజల్లో వణుకు మొదలయ్యింది. నవంబరు మొదటి వారం నుంచి ఇప్పటి వరకు పుట్టిన మూడు వాయుగుండాల మూలంగా జిల్లా వ్యాప్తంగా విస్తారంగా పడిన వర్షాలకు వందలాది చెరువులు నిండి తెగాయి. సోమశిల ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల్లోనూ మంచి వర్షాలు పడడం మూలంగా ప్రాజెక్ట్‌లో 50 టిఎంసిల నీళ్లు నిల్వ వున్నాయి. మొదటి వాయుగుండానికి కావలి, నెల్లూరు, మొన్నటి వాయుగుండానికి గూడూరు డివిజన్‌లు అతలాకుతలమయ్యాయి. ఇప్పుడేర్పడిన వాయుగుండం మూలంగా వర్షాలు పడితే జరిగే నష్టాలను అంచనా వేయలేం. ఈ తుఫాన్ నుంచి జిల్లా ప్రజలను రక్షించమని భగవంతుని వేడుకోవడం మినహా మరో దారి కానరావడం లేదు.

## ఆనం సోదరులంటే ఎంత ఎగతాళి అయిపోయిందో?

జిల్లా ఎమ్మెల్యేలలో ఆనం వివేకానందరెడ్డి, రామనారాయణరెడ్డిలకు ఒక ప్రత్యేక గుర్తింపు వుంది. ఆనం కుటుంబ సభ్యులు కావడం, ముఖ్యమంత్రికి సన్నిహితులు కావడం, నెల్లూరు జిల్లా కేంద్రంలో వుండడం, నోరు కల్గిన వారు కావడం, రాజకీయం తప్ప వేరే వ్యాపకం లేకపోవడం, ఆరోపణలకు దూరంగా వుండగలగడం, ఏ తప్పుడు పనుల్లోనూ వేలు పెట్టకపోవడం వంటివి వారి స్థాయిని పెంచుతూ వచ్చాయి. జిల్లాలోనే కాక, రాష్ట్రంలోని తతిమా ఎమ్మెల్యేలలో కూడా వారికి ప్రత్యేక గుర్తింపు, గౌరవం వుండేవి. ఏ మంత్రి దగ్గరకు వెళ్లినా, వారిని చూడగానే మర్యాద చేసి పనిచేసి పంపేవారు. ఇదంతా గతం. మొన్న కార్పొరేషన్ ఎన్నికల నాటి నుంచి వారి పరిస్థితి తారుమారైపోయింది. ముఖ్యమంత్రికి సన్నిహితులన్న ముద్ర వుంది కాబట్టి జిల్లాలో ఎవరూ ముఖం మీద మాట్లాడే పరిస్థితి లేదు కానీ, హైదరాబాదులో మాత్రం వారు నవ్వులాటకు గురౌతున్నారు. కార్పొరేషన్ ఎన్నికలలో తమ కుటుంబ సభ్యుడు ఆనం రమణారెడ్డి మీద, పాత్రికేయుల మీద వారు జరిపిన దాడులకు విపరీతంగా ప్రచారం రావడంతో హైదరాబాదులోని పాత్రికేయులు, తతిమా ఎమ్మెల్యేలు వారిని ఆ దృష్టితోనే చూస్తున్నారు. అవకాశం దొరికినప్పుడల్లా ఆ ప్రస్తావన తెచ్చి, ఆట పట్టిస్తున్నారు. మూడురోజుల క్రితం అసెంబ్లీ లాబీలలో ఇదే పరిస్థితి ఎదురైంది రామనారాయణరెడ్డికి. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన శాసనసభ్యుడు, మాజీ ఎమ్పీ మాగంటి బాబు, రామనారాయణరెడ్డిని చూడగానే, ఒక గోడ ప్రక్కకు వెళ్లి, దాగుకున్నట్లు నటించాడట. అదిచూసి పత్రికల వాళ్లు ఎందుకంత భయపడుతున్నారు అని అడిగితే, ఆనం బ్రదర్స్ వచ్చేటప్పుడు అడ్డం పోతే కర్రలే విరుగుతాయో, రాళ్లే పడతాయో, ఎందుకొచ్చిన గొడవ, వారిని తప్పించుక తిరిగితే పోలేదా అని ఇక్కడ దాక్కున్నాను... అన్నాడట. సరదాగా, నవ్వులాటకు అన్నా, ఆ మాటలు రామనారాయణరెడ్డిని బాగా నొప్పించినట్లున్నాయి. పేలవమైన నవ్వు నవ్వి, ఏదో సర్దుబాటు మాటలు చెప్పి, అక్కడ నుంచి వెళ్లిపోయారాయన.

తొందరపాటుతో చేసిన చిన్న తప్పుకు పెద్ద శిక్ష పడుతున్నది ఆనం సోదరులకు. అయితే తమ పరిస్థితి నవ్వులాటగా మారిందన్న చింత వివేకానందరెడ్డిలో మాత్రం కన్పించడం లేదు. ఇదీ ఒక తమాషా అని సంతోష పడుతున్నట్లున్నారాయన.

## సిటీ బస్సుల దూకుడు

నెల్లూరు నగరంలో సిటీ బస్సుల ఆగడాలు మళ్లీ మితిమీరి పోయాయి. ఎక్కడ పడితే అక్కడ నడిరోడ్డు మీద బస్సులాపి ప్రయాణీకుల ఎక్కించుకొంటున్నారు. అతివేగంతో నడపడం మూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. జనం చెవులు పగిలి పొయ్యేలా ఎయిర్ హారన్లు, బస్సుల్లో టేపు రికార్డుల మోత మామూలయ్యింది. ట్రాఫిక్ పోలీసులు, సిటీ బస్సుల యజమానుల వద్ద నెల మామూళ్లు తీసుకొంటూ ఏ వ్యవహారాన్నీ పట్టించుకోవడం లేదు. ఈ వారంలో వేదాయపాళెం వద్ద స్కూటర్‌పై వెళ్తుండిన టీచర్ ఉమామహేశ్వరరావును కోమిట్ల బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. మరో సైకలిస్టు బలంగా గాయపడ్డాడు. గుర్తించబడ్డ స్టేజీలలో కాకుండా నగరంలో ఎక్కడ ప్రయాణీకుడు చెయ్యెత్తినా సిటీ బస్సులు అక్కడ నిలబడి పోతున్నాయి. దీనిమూలంగా ట్రాఫిక్ నిలిచిపోవడం, ఒక వాహనాన్ని మరొకటి ఢీకొట్టడం జరిగిపోతూంది. కొన్నిసార్లు ప్రయాణీకులు దిగక ముందే బస్సులను కదలించడం మూలంగా వృద్ధులు, మహిళలు క్రిందపడి పోయి గాయపడుతున్నారు. ఒక్కో సిటీ బస్సు నుంచి నెలసరి వెయ్యి రూపాయలు మామూలు తీసుకొంటున్న ట్రాఫిక్ పోలీసులు వీటిమూలంగా ప్రజలు పడుతున్న బాధలు పట్టించుకోవడం లేదు. ఎస్పీ శివధర్‌రెడ్డి కాసింత ఓపిక చేసుకొని సిటీ బస్సుల నియంత్రణకు నడుం బిగించాలి.

## పట్టపగలు చోరీలు

నెల్లూరు నగరంలోని అపార్ట్‌మెంట్లలో పట్టపగలు చోరీలు జరుగుతున్నాయి. గత వారంలో మూడు అపార్ట్‌మెంట్లలో దొంగలు జొరబడి లక్ష రూపాయలకు పైబడి దోచుకెళ్లారు. అపార్ట్‌మెంట్లలో ఎక్కువ శాతం వుద్యోగులు, వ్యాపారస్తులు కాపురముంటున్నారు. వీరు ఇళ్లకు తాళాలేసుకొని బయటకు వెళ్లడం చూసి చోరీలకు పాల్పడుతున్నారు. దొంగతనాలు చేయడం కోసం దొంగలే కొన్ని అపార్ట్‌మెంట్లు బాడుగకు తీసుకొని, పరిస్థితుల పరిశీలనాంతరం దొంగతనాలు చేస్తున్నట్లు తెలిసింది. కొందరు దొంగలు - చిరువ్యాపారులు, తెలిసిన వ్యక్తుల కోసమని పగలు అపార్ట్‌మెంట్లలో ప్రవేశిస్తున్నారు. ఇక్కడ నివసించేవారు ప్రక్కన ఎవరున్నారని విచారించక పోవడం వల్ల దొంగల పని సులభమవుతుంది.

## రెండు కోట్లతో రైలు వంతెనలు

నవంబరు నెలలో కురిసిన భారీ వర్షానికి బిట్రగుంట వద్ద కొట్టుకెళ్లిన 440 నెంబరు రైలు వంతెనలను రెండు కోట్ల వెచ్చించి పునర్నిర్మిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ మాథుర్ చెప్పారు. 8తేది జిఎం ఈ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం తాత్కాలిక వంతెనపై రైళ్లు నడపడం వల్ల వీటి రాకపోకల్లో విపరీతంగా జాప్యమౌతుంది. దీన్ని నివారించను రైళ్లను ఇక ఆపకుండా నడుపుతామన్నారు. ఇక్కడ కొట్టుకెళ్లిన రెండు వంతెనల్లో విజయవాడ - చెన్నై అప్‌లైన్ వంతెనను ఫిబ్రవరి 15తేదీలోగా కోటి రూపాయలు వెచ్చించి నిర్మిస్తారు. చెన్నై - విజయవాడ డౌన్‌లైన్ వంతెనను కూడా కోటి రూపాయలు వెచ్చించి ఏప్రిల్ 31తేదీలోగా పూర్తి చేస్తామన్నారు. ఆపేసిన ప్యాసింజర్ రైళ్లను 9తేది నుంచి పునరుద్ధరిస్తున్నట్లు జిఎం చెబుతూ ఒంగోలు - తిరుపతి ప్యాసింజర్ వెంటనే నడుస్తుందన్నారు. 10 రోజుల తర్వాత గూడూరు - విజయవాడ ప్యాసింజర్ నడుపుతామన్నారు. కావలి డివిజన్‌లో చెరువుల దగ్గర రైల్వేట్రాక్‌లను పటిష్ట పర్చను 10 కోట్ల రూపాయలు కావాలని కావలి ఇరిగేషన్

తరువ 7వ పేజీలో

ఉత్తరక్రియలు

చిల్లకూరు బాబురెడ్డి

చిల్లకూరు బాబురెడ్డి గారు
తే7.12.2005ది బుధవారం
పరమపదించినారు. వారి
పెద్దకర్మ
తే 10.12.2005 ది శనివారం
ఉదయం 8-00గంటలకు
పెనుబల్లి గ్రామంలోని వారి
స్వగృహమునందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

- కుటుంబ సభ్యులు



జననం : 29-07-1940 మరణం : 07-12-2005

## గూడూరు డివిజన్‌లో వరద భీభత్సం











# శుభకార్య ఫలం, యంత్రం!

కె.అవినాష్‌రెడ్డి కర్నూలు

* *ఇంట్లో వాస్తు సరిచేసుకోడానికి కొంత సమయం పడుతుంది. ఈలోగా శుభ కార్యాలు జరగాలి? అప్పుడు గృహస్థు చేయవలసిందేమిటి?*

గృహస్థు నక్షత్రాన్ని, గృహ గర్భాన్ని గణించి ప్రాప్తమయ్యే యంత్రాన్ని వెంటనే ప్రతిష్ఠించుకోవాలి.

వి.శంకరనారాయణ సూళ్లూరుపేట

* *కొత్త ఇల్లు కట్టినప్పటి నుంచి దిక్కు మాలిన సమస్యలై పోయాయి. వాస్తు లోపాలేమిటి?*

నైరుతి ద్వారం దక్షిణం తొలగించి ఆగ్నేయంలోనూ, వాయువ్య ద్వారం ఉత్తరం తొలగించి ఈశాన్యంలోనూ, వాయువ్యం సెప్టిక్ ట్యాంకు తొలగించి తూర్పు 30 అడుగుల తర్వాత ఉత్తరం వైపు ఏర్పాటు చేయండి. సమస్యలు తొలగుతాయి.

**వాస్తు సందేహాలు - సమాధానాలు**

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 0861 - 5532337
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

వి.రాజారమణి గుంటూరు

* *ఉత్తర వాయువ్య ద్వారం పెట్టాను. అమ్మాయి అత్తారింటి నుంచి ఇంటి కొచ్చి కూర్చుంది!*

వాయువ్య దోషాలేవైనా కుటుంబంలో మానసిక ప్రశాంతతను పోగొడతాయి. వాయువ్యం సెప్టిక్ ట్యాంకు కూడా ఇందుకు కారణం.

ఎస్.సత్యనారాయణ గుంటూరు

* *ఉన్న ఇంటి శ్లాబు కూలిపోయింది. ఆచారాలు కూడా నష్టాల్నిస్తాయా?*

వాస్తు, జ్యోతిషంలలో ఉన్న యింటికి ఆషాఢం, మూఢంలను చెప్పలేదు. మీరు మంచి రోజు చూసి ప్రారంభించాల్సింది.

# గందరగోళం

5వ పేజీ కొరవ

ప్రారంభించిన మండల కార్యాలయ శిలాఫలకంపై కూడా ఆదిశేషారెడ్డి పేరు లేకుండా చేశారు. కాని ఈ శిలాఫలకంపై అధికారులు, గునుపాటి ప్రతాపరెడ్డి, నరేంద్రరెడ్డి, జెకె రెడ్డి పేర్లు చెక్కించడం మండలంలో పెద్ద రాజకీయ దుమారాన్ని రేపింది. ప్రతి సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు మండల కార్యాలయంలో మోహరించి తమ వర్గీయుల సమస్యల పరిష్కారానికి అధికారుల మీద వత్తిడి తెస్తుండడంతో ఎవరినీ ఏమీ అనలేని స్థితిలో అధికారులు నలిగి పోతున్నారు. ఇందుకూరుపేట సహకార బ్యాంకు ఎన్నికల సమయం నుంచి ఇక్కడ ఇరు పార్టీల మధ్య రాజకీయ స్పర్థలు పెరిగిపోయాయి. ఇవి ఎక్కడకు వెళ్లి ఆగుతాయో... ఏమో?













మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అనుచరుడు కలికి సుధాకర్‌రెడ్డి కుమార్తె నిత్య, చిత్తూరు వాసి బి.వి.ప్రతాప్‌రెడ్డి కుమారుడు దినేష్‌ల వివాహం తిరుచానూరు ఎస్‌ఎస్‌బి కళ్యాణ మండపంలో నవంబరు 25తేది ఘనంగా జరిగింది.

## దొంగల బడాయి

5వ పేజీ కొరవ

సాగుతూనే వుంది. మొన్నటి వరకు చేజర్ల మండలంలోని దేవాలయాలు దోపిడీకి గురవుతూ వచ్చాయి. పోలీసులు స్పందించక పోవడంతో చేజర్లను వదలి కలువాయి మండలంలోని దేవాలయాలపై దోపిడీ దొంగల ముఠా విరుచుక పడింది.

## కోవూరులో రైతు సంఘం జిల్లా మహాసభ

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభలు డిసెంబరు 13తేది కోవూరులోని గానుపెంట నరసారెడ్డి సత్రంలో జరుగుతాయని సంఘం జిల్లా కార్యదర్శి చంద్రా రాజగోపాల్ చెప్పారు. మహాసభ ఏర్పాట్ల పర్యవేక్షణకు వచ్చిన ఆయన కోవూరులో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో అనాదిగా రైతుల తరపున పోరాడుతున్న సంఘం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘమేనన్నారు. ధాన్యం గిట్టుబాటు ధరలు, రొయ్యల రైతుల సమస్యలతో పాటు ఏ సమస్య వచ్చినా రైతుల తరపున తాము పోరాడుతున్నట్లు చెప్పారు.

## సెంట్రల్ బ్యాంకులో వెంకటగిరీయులు

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు వెంకటగిరీయులు ఐదు మంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. మరొకరు కోఆప్షన్ సభ్యునిగా నియమితులయ్యారు. వెందోటి రమణారెడ్డి, బండి చంద్రశేఖర్, కొండాపు మోహన్‌రావు, తంబా సోమశేఖర్, రొంటాల వెంకటేశ్వర్లు డైరెక్టర్లు అయ్యారు. కోఆప్షన్ సభ్యునిగా కాసరం రంగనాథం నియమించబడ్డారు. డిసిఎంఎస్ డైరెక్టర్‌గా మాడా వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు. ఇంతమంది వెంకటగిరీయులు గతంలో ఎప్పుడు సెంట్రల్ బ్యాంకుకు ఎన్నికకాలేదు. నియోజక వర్గంలోని 18 సొసైటీలు కాంగ్రెస్ పక్షం కావడంతో ఇంత మంది డైరెక్టర్లు కాగలిగారు. వీరి ఎన్నికకు చదువుల మంత్రి రాజ్యలక్ష్మమ్మ శ్రమించారు.

## గూడూరులో పెరుగుతున్న బాల కార్మికులు

గూడూరులో బాల కార్మికుల సంఖ్య అధికంగా కనిపిస్తుంది. ప్రభుత్వం చేపడుతున్న అక్షర సంక్రాంతులు, సర్వ శిక్షా అభియాన్ కార్యక్రమాలను వెక్కిరిస్తూ పలువురు బాలురు కూరగాయల మార్కెట్, ఫ్యాన్సీ స్టోరులు, టీ అంగళ్లు, హోటళ్లు, మెకానిక్ షెడ్లు, అరటిపండ్ల బండ్ల దగ్గర పెద్ద సంఖ్యలో పనిచేస్తూనే వున్నారు. వీరంతా మూడు నుంచి ఏడవ తరగతి మధ్య చదువు మానేసిన వారే. వంశపారంపర్యంగా సంప్రాప్తిస్తున్న పేదరికాన్ని తట్టుకోలేక ఏదో ఒక పనిలో బాలలు చేరిపోతున్నారు. 15 ఏళ్లలోపు బాలలను పనిలో చేర్చుకోవడం చట్ట విరుద్ధమైనా ఈ విషయాన్ని ఎవరూ పాటించడం లేదు. అధికారులు బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు కనీస చర్యలు చేపట్టడం లేదు. బాల కార్మికుల్లో ఎక్కువ మంది జులాయిలుగా తయారవుతున్నారు. హోటళ్లలో పనిచేసే బాలలు కూలీగా వచ్చే మొత్తాన్ని దుర్వసనాలకు ఖర్చు పెడుతున్నారు. రైల్వేస్టేషన్‌లో మత్తు మందు పీలుస్తూ పలువురు బాల కార్మికులు నిత్యం రైలు దిగి వెళ్లే అధికారులకు కనపడుతూనే వుంటారు. బాల కార్మికులను సంస్కరించి బ్రిడ్జి స్కూళ్లలో చేర్పించేందుకు ఇప్పటికైనా ఇక్కడి అధికారులు ప్రయత్నిస్తే మంచిది.

బ్రాహ్మణ వివాహ సంబంధాలకు
సంప్రదించండి
ఫోన్: 0861-5527494
e-mail: svsmarriagelinks@yahoo.com

## విపక్షం

5వ పేజీ కొరవ

ఎన్నికల్లో సహకరించిన వ్యక్తులకు పన్నులు తగ్గించమని ఆయన ఆదేశాలు జారీ చేయడం వివాదాస్పదమయ్యింది. స్వపక్షంలోనే విపక్షం మూలంగా మునిసిపల్ పాలన అస్తవ్యస్తమయ్యింది.

## హూష్‌కాకి

5వ పేజీ కొరవ

మండల కేంద్రమైన సీతారామపురం, నియోజక వర్గ కేంద్రమైన ఉదయగిరి, దాసరి పల్లెలతో పాటు మేజర్ పంచాయతీ అయిన వింజమూరు గ్రామాల్లో పరిస్థితి దారుణంగా తయారై వుంది. డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా ఉదయగిరి, సీతారామపురం, వింజమూరుల్లో అంగళ్లు, జనావాసాల మధ్య నీరు నిలిచిపోయి దోమలు, ఈగలకు ఉత్పత్తి కేంద్రాలుగా మారిపోయాయి. ఫలితంగా విషజ్వరాలు, కామెర్లు, కండ్లకలక వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గాలు లేని కారణంగా మంచినీటి బావులు, బోరుల్లోకి ఈ నీరు చేరి రంగు మారి, వాసన వస్తున్నాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలను ప్రజల ఆరోగ్యం కోసం ఖర్చు చేస్తున్నా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నిబంధనలకు తిలోదకాలివ్వడం, మురుగు నీరు వెళ్లేందుకు సరైన ఏర్పాట్లు చేయక పోవడం, బ్లీచింగ్ లాంటి క్రిమి సంహారక మందులు చల్లడంలో అశ్రద్ధ చూపించడంతో ఈ పరిస్థితి దాపురించిందని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మండల అభివృద్ధి అధికారులు, సర్పంచ్‌లకు ఏ మాత్రం పట్టని ఈ మురికి కూపాలకు శాశ్వత పరిష్కారం ఎప్పటికి దొరుకుతుందోనని ఉదయగిరి నియోజక వర్గ ప్రజానీకం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.

నెల్లూరు ప్రజల పత్రిక - నిజాల నిష్కర్షక
జమీన్‌రైతు
తెలుగు వార పత్రిక
వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354



మీ ఆశలకు ఇప్పుడు జమీన్‌రైతు
గొడుగు పట్టింది
చందా ఒకటే - లాభాలు రెండు
- ఏడాది పాటు పత్రికా పఠనం
- 2ఫోల్డ్ గొడుగు ఉచితం




కేవలం రూ.150లు
జమీన్‌రైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి
ఈ నూతన సంవత్సర కానుక సమర్పిస్తున్నాము!
(1-12-2005 నుండి 31-3-2006వరకు మాత్రమే)
చందా చెల్లించిన వెంటనే రశీదుతోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డిడి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.
జమీన్‌రైతు చెప్పే నిజాలు - అక్రమార్కుల గుండెల్లో శరాఘాతాలు

## ఉత్తరక్రియలు



శ్రీమతి బండి కాంతమ్మ గారు

మా ఉన్నతిని అహర్నిశలు కోరుకొనే మంచి మనిషి, అందరి అభిమానాన్ని చూరగొన్న అమృతమూర్తి,
మా ఇంటి దైవం **శ్రీమతి బండి కాంతమ్మ గారు**
తేది 27.11.2005 ఆదివారం నాడు స్వర్గస్తులైనారు. ఆమె ఆత్మ శాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

భర్త: **బండి వెంకటరమణారెడ్డి**
ఫోన్: 0861 - 2324362, సెల్:9347107421

మరియు
కుటుంబ సభ్యులు

**నిర్మల కాంట్రాక్టర్స్**

ఉత్తరక్రియలు: 17.12.2005తేది శనివారం నెల్లూరు లక్ష్మీపురంలోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియజేయడమైనది.